తెలంగాణ స్వరం. 1

# తెలంగాణ రాష్ట్రావతరణం సందర్భంగా

## (2-6-2015)

మాదిరాజు రంగారావు



*(1)*

ఈ తెలగాణ నేడు ప్రజ
స్వేచ్ఛకు వేదికయైన భూమియై
ప్రాత రుదార బింబ మయి
ప్రాభవ శోభను పొంది నట్టిదై
శాంతి కవాటముల్ తెరచి,
స్వాగతమున్ రచియించు చున్నదీ
ప్రాంత మనోజ్ఞ సంస్కృతుల
ప్రాపణముల్ ప్రకటించు దీప్తితో

*(2)*

తెలగాణమ్మొక రాజకీయ ఘన నీ
తిన్ నిల్చి, కాలాగ్నికిన్
జలదంబై విచరించి నిల్చినది, ఓ
జన్, నేడు స్నేహాశయా
కలితంబై ఒక తృప్తి రేఖ హృది, రా
కాకార పద్మాకృతిన్
వెలసెన్, రాష్ట్ర చరిత్ర ఏండ్ల పయి, ఆ
వేశాల ఘట్టాలతో

*(3)*

ఈ దిన మాత్మ తైజసము
నింగిని ముద్దిడు కీర్తి మూర్తియై
ఈ దిన మాత్మ భావనలు
రేకులు విప్పిన పద్మ గంధమై
ఈ దిన మాత్మ గౌరవము
రెక్కలు విప్పిన హంస శోభతో
ఈ దిన మందు ఉద్విభవ
వీచిక! కాలము మార్పు గుర్తుగా. జ

చిన్న పద్య కృతి
'తెలంగాణ స్వరం' నుండి